విద్యార్థులు ఇష్టంతో చదవాలి

- ఐపీఎస్ అధికారి పూజ ఇంజారపు
- పది ఫలితాల్లో రాష్ట్రంలో ప్రథమస్థానం సాధించాలి
- డీఈవో వాసంతి

వడ్డేపల్లి, ఫిబ్రవరి 12 (ఆంధ్రప్రభ) పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చని ఐపీఎస్ అధికారి ఇంజారపు పూజ అన్నారు. హనుమకొండ అంబేద్కర్ భవన్‌లో బుధవారం హనుమకొండ డిస్ట్రిక్ట్ అన్‌ఏయిడెడ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రేరణ -2025 పేరుతో పదోతరగతి విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పూజ హాజరై మాట్లాడుతూ తల్లిదండ్రులు కష్టపడి వ్యయప్రయాసాలకు లోనవుతూ చదివిస్తున్నారని వారి ఆశలు నెరవేర్చాలని, ఉన్నతమైన లక్ష్యాన్ని నిర్దేశించేందుకు విద్యార్థులు నిరంతరం కృషిచేయాలని కోరారు. మంచి వ్యక్తులతో స్నేహం చేయాలని సూచించారు.

మాట్లాడుతున్న ఐపీఎస్ పూజా ఇంజారపు

పదోతరగతి అనేది విద్యార్థి జీవితం లో చాలా కీలకమైందని, దీన్ని వృధా చేయరాదన్నారు. డ్రగ్స్ లాంటి చెడుఅలవాట్లకు లోనుకావద్దని వివరించారు. విశిష్టఅతిథిగా హాజరైన డీఈఓ వాసంతి మాట్లాడుతూ పదోతరగతి పరీక్షలఫలితాల్లో హనుమకొండ జిల్లా రాష్ట్రంలో ప్రథమ స్థానం సాధించాలని, అందులో ప్రైవేట్ పాఠశాలలు కీలక పాత్రపోషించాలన్నారు. ప్రతి విద్యార్థి ఇతరుల సహాయంతో కాకుండా స్వంతంగా ప్రణాళిక రూపొందించుకుని పరీక్షలకు సిద్ధంకా వాలని కోరారు. మాజీడిప్యూటీ డీఈఓ, ఆదర్శ లాకళాశాల చైర్మన్ బూరవిద్యా సాగర్‌గౌడ్ మాట్లాడుతూ గత మూడేళ్లు గా హడుప్సా విద్యార్థుల అభ్యున్నతికి కృషిచేస్తున్నట్లు చెప్పారు. హడుప్సా జిల్లా అధ్య క్షులు వర్తమాన జనార్ధన్ అధ్యక్షత న నిర్వహించిన కార్యక్రమం లో ప్రధాన కార్యదర్శి వెంకటరమణ, కోశాధికారి శంకర్, వేణు మాధవరావు, బుచ్చిబాబు, రాజేశ్వర్ రావు, సంతోష్‌రెడ్డి, రామా రావు, సర్వ రాజ్ అహ్మద్, వెంకట్‌రెడ్డి, నవీన్‌రెడ్డి, రామచంద్రమూర్తి పాల్గొన్నారు.

జే.ఈ.ఈ.మెయిన్‌లో రెజోనెన్స్ కళాశాల విజయదుంధూబి

విద్యార్థులను అభినందిస్తున్న చైర్మన్ రాజిరెడ్డి, డైరెక్టర్లు

వడ్డేపల్లి, ఫిబ్రవరి 12 (ఆంధ్రప్రభ) నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) మంగళవారం ప్రకటించిన (జేఈఈ మెయిన్ సెషన్ -1) ఫలితాల్లో హనుమకొండలో రెజోనెన్స్ జూనియర్ కళాశాల విజయదుందూభి మోగించారని కళాశాల చైర్మన్ లెక్కల రాజిరెడ్డి తెలిపారు.బుధవారం కళాశాలలో ఆయన మాట్లాడుతూ వరంగల్ రెజోనెన్స్‌కి చెందిన 8 మంది విద్యార్థులు 99 కంటె ఎక్కువ పర్సంటైల్, 54 మంది విద్యార్థులు 95 పర్సంటైల్ పైన, 118 మంది విద్యార్థులు 90 పర్సంటైల్ కి పైగా స్కోర్ సాధించి ఎప్పటిలాగే రెజోనెన్స్ సత్తా చాటారని తెలిపారు. ఎం. చరణ్ తేజ (250310367979) 99.89 పర్సంటైల్ తో పాటు ఫిజిక్స్ సబ్జెక్టులో 100 పర్సంటైల్ సాధించాడు. బి. వెంకట్ జశ్వంత్ (250310109909) 99.66 పర్సంటైల్,సి.హెచ్. సాయి దత్తు(250310524695) 99.59 పర్సంటైల్‌కె .శి త్తీజ్ (250310722368) 99.56 పర్సంటైల్,వి. శశి కౌశిక్ (250310259297) 99.48 పర్సంటైల్, ఎం. డి రహ్మాన్(250310481295) 99.27 పర్సంటైల్,వి.వి ఫణి హర్షిత్ (250310134741) 99.26 పర్సంటైల్,వి. రాజశేఖర్ (250311116025) 99.25 పర్సంటైల్ సాధించారని వివరించారు. వీరే కాకుండా చాలా మంది రెజోనెన్స్ వరంగల్ విద్యార్థులు ప్రతిష్టాత్మక యన్.ఐ.టి.లలో సీటు సాధించడానికి కావల్సిన పర్సంటైల్ సాధించారని చెప్పారు. అనంతరం ఏర్పాటు చేసిన అభినందన సభలో అత్యుత్తమ పర్సంటైల్ సాధించిన విద్యార్థులను వారి తల్లిదండ్రులను రెజోనెన్స్ యాజమాన్యం ఘనంగా సత్కరించారు. డైరెక్టర్లు లెక్కల మహేందర్ రెడ్డి, మాదిరెడ్డి దేవేందర్ రెడ్డి, సి.ఎ.ఒ. లెక్కల రమ్య రెడ్డి, అకడమిక్ డీన్ బి.ఎస్. గోపాల రావు కళాశాలల ప్రిన్సిపల్స్,అధ్యాపకులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఎస్సీ కార్పొరేషన్ నేతృత్వంలో ఉచిత శిక్షణ

హసన్ పర్తి పిబ్రవరి 12(ఆంధ్రప్రభ)

హనుమకొండ జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఎస్సీ కుల నిరుద్యోగులకు హసన్ పర్తి మండల కేంద్రంలోని సాంస్కృతిక విహార్(టీటీడిసి) లో శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు అసిస్టెంట్ డైరెక్టర్ అశోక్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 10వ తరగతి పైస్థాయి చదువుకున్న నిరుద్యోగులకు నేషనల్ అకాడమీ కన్స్ట్రక్షన్ (న్యాక్) వారి ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ,వసతి కల్పించి మూడు నెలలు అనగా 90 రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు.ల్యాండ్ సర్వేయర్, ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్, ప్లంబర్, శానిటేషన్,కన్స్ట్రక్షన్ సూపర్ వైజర్ కోర్సుల్లో శిక్షణ ఉంటుందని పేర్కొన్నారు.వయస్సు 18 సంవత్సరాలనుండి 35 సంవత్సరాల వారు అర్హులని తెలిపారు.ఈ శిక్షణలో ఉచిత యూనిఫామ్, స్టేషనరి, ఉచిత హాస్టల్ వసతి కల్పిస్తామని, ట్రైనింగ్ పూర్తి అయిన తర్వాత నిర్మాణ రంగాల ప్రైవేట్ కంపెనీల యందు ప్లేస్ మెంట్ రావడానికి కృషి చేస్తామని తెలిపారు. పూర్తి వివరాలకు పి అశోక్ కుమార్ అసిస్టెంట్ డైరెక్టర్ 9848827124,డి ప్రసాద్ సీనియర్ ఫ్యాకల్టీ 9441975438,బి సుదర్శన్ సీనియర్ డెమో 9989470292 సెల్ నంబర్లను సంప్రదించగలరని కోరారు.

బాల బాలికల హక్కులను కాపాడాలి : ఇందిర

హసన్ పర్తి పిబ్రవరి 12(ఆంధ్రప్రభ) బాల బాలికల హక్కులు కాపాడడం మన భాధ్యత అని,దీంతో భవిష్యత్తులో అన్ని రంగాల్లో రాణిస్తారని సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ట్రైనింగ్ కో ఆర్డినేటర్ ఇందిర అన్నారు.బుదవారం సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో హాసన్ పర్తి మండలంలోని జయగిరి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు లింగాధారిత వివక్ష, లింగ సున్నితత్వంపై అవగాహనా కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఇందిర మాట్లాడుతూ బాలబాలికలు వారి లక్ష్యానికి తగిన విధంగా ప్రణాళిక చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు మంచి ఆలోచనలు, ఆశయాలతో వ్యక్తిగతంగా బలంగా ఎదుగుతారు. భవిష్యత్ లో ఇబ్బందులు, సమస్యలు ఎదురైనా,ఎదుర్కొడం గాని, తప్పని పరిస్థితులలో తల్లి, తండ్రులకు, పాఠశాలలోని ఉపాధ్యాయులకు తెలియజేయాలని కోరారు. ఈ మేరకు విద్యార్థులకు సర్వోదయ సంస్థ స్టడీ మెటీరియల్ ను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విష్ణుమూర్తి, యాకయ్య, శ్రీహరి, శ్రీధర్ సంస్థకు చెందిన ఫీల్డ్ ఆఫీసర్ రవీందర్,అక్తర్ పాల్గొన్నారు.

అవగాహన కార్యక్రమమంలో మాట్లాడుతున్న ఇందిర..

పులి సరోత్తమ్ రెడ్డి గెలుపే లక్ష్యంగా పని చేయాలి : ప్రేమేందర్‌రెడ్డి

మాట్లాడుతున్న ప్రేమేందర్ రెడ్డి

నయీంనగర్, ఫిబ్రవరి 12 (ఆంధ్రప్రభ) : వరంగల్,ఖమ్మం, నల్గొండ నియోజకవర్గ బిజెపి టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సరోత్తం రెడ్డి గెలుపే లక్ష్యంగా పని చేయాలని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం లో భాగంగా బుధవారం హనుమకొండ హంటర్ రోడ్ దీన్ దయాళ్ నగర్ లోని హనుమకొండ జిల్లా బిజెపి కార్యాలయంలో అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి అధ్యక్ష తన జిల్లా ముఖ్య నాయకులు,కార్యకర్తలతో సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ప్రేమేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్సీ అభ్యర్థి సరోత్తం రెడ్డికి ఉపాధ్యాయుల సమస్యలు క్షుణ్ణంగా తెలుసని, అటువంటి వ్యక్తిని గెలిపించుకుంటే ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారమావుతాయని, అందుకు అనుగుణంగా బిజెపి నాయకులు, శ్రేణులు శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు. మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు, ఎమ్మెల్సీ జిల్లా ఎన్నికల ఇన్చార్జి ఈరెల్లి చంద్రశేఖర్, నియోజకవర్గ ఇన్చార్జి రమేష్, జిల్లా నాయకులు ఆర్ పి జయంత్ లాల్, నర్మెట్ట శ్రీనివాస్, ఆకుల శ్రీకాంత్ పటేల్, మాలోతు నాను నాయక్, కార్పొరేటర్ గుజ్జుల వసంత మహేందర్ రెడ్డి, సంద్ర మధు, డివిజన్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్ విద్యార్థినులకు సైబర్ నేరాలపై అవగాహన

హన్మకొండ చౌరస్తా, ఫిబ్రవరి 12(ఆంధ్రప్రభ) ప్రతి బుధవారం నిర్వహించే సైబర్ జాగృత కార్యక్రమంలో భాగంగా హనుమకొండ ఏసీపీ దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో హన్మకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ సతీష్ తో కలిసి పోలీస్ స్టేషన్ పరిధిలోని జాగృతి రెడ్డి గర్ల్స్ హాస్టల్, బిందు రెడ్డి హాస్టల్, సంతోషిమాత హాస్టల్స్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ దేవేందర్ రెడ్డి విద్యార్థినులకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. సైబర్ నేరాల బారిన పడకుండా తీసుకోవాల్సిన ముందస్తూ జాగ్రత్తలు, మత్తు పదార్థాల వినియోగం కలిగే నష్టాలపై హనుమకొండ ఏసీపీ విద్యార్థులకు అవగాహన కల్పించారు. జీవితంలో ఎదురయ్యే సమస్యల పట్ల కృంగి పోకుండా ఎలా అధిగమించాలో అవగాహవ కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

బంగారు ఆభరణాలైన తనఖా ఉంచిన ఆస్తుల యొక్క ఇ-వేలం కొరకు బహిరంగ ప్రకటన

ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు యావన్మంది ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా దిగువ ఖాతాలలో తనఖా ఉంచిన బంగారు ఆభరణాల యొక్క బహిరంగ వేలం దిగువ పేర్కొనబడిన శాఖ వద్ద యాక్సిస్ బ్యాంక్ ద్వారా నిర్వహించుటకు ప్రతిపాదింపబడినది.
దిగువ పేర్కొనబడిన రుణగ్రహీతలు హామీ నిమిత్తం బ్యాంక్ పేరున బంగారు ఆభరణాలు ("గోల్డ్ లోన్ కొకర్యం") తనఖా ఉంచుటపై యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ నుండి రుణ సౌకర్యం పొందారు. పొందిన బంగారు రుణ సౌకర్యం నిమిత్తం వారు చెల్లించవలసిన మొత్తాన్ని చెల్లించుటకు రుణగ్రహీతలు / గ్యారంటార్లకు తెలుపుతూ రుణగ్రహీతలు / గ్యారంటార్లకు డిమాండ్ నోటీసులు జారీ చేయబడినవి. రుణగ్రహీతలు/గ్యారంటార్లు చెల్లించవలసిన రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, బ్యాంకు వారు తనఖా ఉంచిన వాటిని స్వాధీనపర్చుకున్న మరియు "ఎక్కడ ఉన్నది అక్కడ అలాగే, "ఉన్నది ఉన్నట్లుగానే," "అక్కడ ఏదీ ఉంటే అలాగే" మరియు "ఎటువంటి రుణబాధ్యత లేకుండా" 24 ఫిబ్రవరి, 2025 (నేడు)న మధ్యాహ్నం 12.30 నుండి మధ్యాహ్నం 3.30 (ఇ-వేలం సమయం) వరకు దిగువ అస్తి షెడ్యూలులో మరింత ప్రత్యేకంగా పేర్కొనబడిన తనఖా ఉంచిన బంగారు ఆభరణాల యొక్క ఇ-వేలం అమ్మకం నిర్వహించుటకు ప్రతిపాదించారు.

రుణగ్రహీతలు మరియు చెల్లించవలసిన బకాయి మొత్తం యొక్క వివరాలు

క్ర. సం.	శాఖ పేరు	రుణఖాతా నెంబరు	ఖాతాదారు పేరు	చెల్లించవలసిన మొత్తం బకాయి	డిమాండ్ నోటీసు తేది	స్థూల బరువు	నికర బరువు
1	జనగాం వార్ టీజి	XXXXXXXXXX2136	స్వర్ణ రాజకుమార్	222821	22-జూన్-24	30	27
2	భూపాలపల్లి సి0890 టీజి	XXXXXXXXX7499	లావుడ్య సమ్మయ్య	113545	29-జనవరి-25	27.8	25.5

ఎలాంటి ముందస్తు నోటీసు లేకుండా ఖాతా తొలగించుటకు / వేలం తేదీ మార్చుటకు యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ వారు అధికారం కలిగి ఉన్నారు. మధ్యాహ్నం 12.30 నుండి మధ్యాహ్నం 3.30 మధ్య (సమయం) ఆన్‌లైన్ https://egold.auctiontiger.net (ఆన్‌లైన్ అమ్మకందారు యొక్క వెబ్‌సైట్) లో నిర్వహించబడును. విపరణాత్మక నియమ నిబంధనల కొరకు, దయచేసి ఇవ్వబడిన వెబ్‌సైట్ https://egold.auctiontiger.net (ఆన్‌లైన్ అమ్మకందారు యొక్క వెబ్‌సైట్) నకు దయచేసి లాగిన్‌కండి.

సం/- అధీకృత అధికారి, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

సేవాలాల్ జయంతికి సెలువు ప్రకటించాలి

- కేంద్రమంత్రులు,ఎంపీలను కలిసి వినతిపత్రం అందజేత

కార్పొరేషన్ ఫిబ్రవరి 12 (ఆంధ్రప్రభ):

సద్గురు సేవా లాల్ మహారాజ్ జయంతికి కేంద్ర ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని కేంద్ర టూరిజం సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షేకవత్, కిషన్ రెడ్డి లను జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ నాయక్, బిజెపి రాష్ట్ర నాయకులు , మహబూబాబాద్ మాజీ ఎంపీ అజ్మీర సీతారాం నాయక్ లు వినతిపత్రం అందించి కోరారు. ఫిబ్రవరి 15వ తేదీన సద్గురు సేవాలాల్ మహారాజ్ 286వ జయంతిని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా సెలవు దినం ప్రకటించాలని, భారతదేశంలో సుమారు 14 కోట్ల బంజారాలు ఉన్నారని, తమ ఆరాధ్య దైవమైన సేవాలాల్ మహారాజ్ జయంతికి సాధారణ సెలవు దినం గా ప్రకటించి ప్రభుత్వమే అధికారికంగా జయంతి ఉత్సవాలను నిర్వహించాలని ఈ సందర్భంగా వారు కోరారు. మంత్రి షేకవత్ తో పాటు ... కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి,ఎంపీలు ఈటెల రాజేందర్, డీకే అరుణ, కొండ విశ్వేశ్వర్ రెడ్డి , రఘునందన్ రావు, గడెం నగేష్ లను కలిసి విన్నవించారు. బిజెపి ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కళ్యాణ్ నాయక్, ప్రధాన కార్యదర్శి రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం : 501, సల్‌కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ - 110025
సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

వేలం ప్రకటన

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికి వారిచే సర్దుబాటు చేయబడలేదు రుణగ్రహీతలందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం చేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా 27 ఫిబ్రవరి, 2025న మ॥03.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

క్ర. సం.	శాఖ	ఖాతా నెం.	ఖాతాదారుని పేరు	తండ్రి/ భర్త లేదా భార్య పేరు	చిరునామా	ఖాతా తెరచిన తేది	చెల్లించవలసిన మొత్తం
1.	జూబ్లీహిల్స్	103942511843	ఎరుకొండ మునీశ్వర్	తండ్రి సాదయ్య	ఇంటి నెం.2-6,నల్లవెల్లి, వరంగల్, తెలంగాణ - 506349	03-06-2024	6,70,091.28
2.	జూబ్లీహిల్స్	103942513279	జక్కుల తిరుపతి	తండ్రి జక్కుల రాజయ్య	ఇంటి నెం.6-12, ధర్మసాగర్, ధర్మసాగర్ మండలం, వరంగల్, తెలంగాణ 506142	08-10-2024	1,17,858.46

వేలం తేది : 27 ఫిబ్రవరి 2025న మ॥03.00గం॥లకు

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్